## ఫ్యామిలీ గ్రూపులో మెసేజ్ పెట్టి భర్త అదృశ్యం

ప్రజలకి చేరువ



సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీ హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీకి చెందిన శ్రీధర్ (24)కు నాలుగేళ్ల క్రితం గీతతో వివాహమైంది. కాగా ఇటీవల భార్యా భర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో పెద్దల మధ్య పంచాయితీ పెట్టి ఇరువురికి నచ్చజెప్పారు. అనంతరం స్కూటీపై ఇంటికి వెళ్లిన భర్త తిరిగి రాలేదు. ఫ్యామిలీ వాట్సప్ గ్రూప్లో తన చావుకు కారణం భార్య అని మెసేజ్ పెట్టాడు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదైంది.

## బిడ్డపై తండ్రి ప్రేమ అంటే ఇదే.

ప్రజలకి చేరువ



సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం AEO శ్వేత రెండు కిడ్నీలు ఫెయిలై కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అయితే ఆమె తండ్రి బిరాదర్ శ్యామ్రావు తన ఒక కిడ్నీని కూతురికి దానమిచ్చి ప్రాణం పోశారు. వీరి ఆపరేషన్ సక్సెస్ అయింది. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న శ్వేతకు ICU నుంచి జనరల్ వార్డులోకి షిఫ్ట్ చేశారని ఆమె తల్లి ఉమారాణి తెలిపారు. ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సభ్యుడు నాగేశ్ వారికి ధైర్యాన్నిచ్చారు.

## సంగారెడ్డి జిల్లాకు 35 చెరుకు కోత యంత్రాలు.

ప్రజలకి చేరువ



జిల్లాలో చెరుకు కోతకు కూలీల కొరత తీరనున్నది. ఈ మేరకు జిల్లాలో 35 చెరుకు కోత యంత్రాలు రంగంలోకి దిగనున్నాయి. ఒక్కో యంత్రం రోజుకు 70 నుంచి 100 టన్నుల చెరుకు కోసే సామర్థ్యం ఉంది. ఈ మేరకు బ్యాంకర్లు 5 యంత్రాలు లబ్ధిదారులకు అందజేయనున్నారు. జిల్లాలో మూడు చెరుకు ఫ్యాక్టరీల పరిధిలో 21 లక్షల టన్నుల చెరుకు పంట ఉత్పత్తి కానుందని అంచనా. చెరుకు తరలించేందుకు ప్రస్తుతం 18 కోత యంత్రాలు సిద్ధం చేస్తున్నారు.

## తుఫాన్ ఎఫెక్ట్.. జాతీయ రహదారిపైకి వరద

ప్రజలకి చేరువ



మొంథా తుఫాన్ నేపథ్యంలో బుధవారం ఉదయం నుంచి ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సంగారెడ్డి జిల్లా కంది మండలం చేర్యాల గ్రామ శివారులో జాతీయ రహదారిపై భారీగా వరద నీరు నిలిచిపోయింది. దీంతో వాహనాదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్డు డౌన్గా ఉండడంతో ఈ ఇబ్బంది ఏర్పడింది. నేషనల్ హైవే అధికారులు స్పందించి వరద నీటిని తొలగించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## బిజెపి నేత రంగు భాస్కరాచారి కుమారుడి వివాహ వేడుకకు హాజరైన కేంద్ర మంత్రి బండి సంజయ్.

ప్రజలకి చేరువ

బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి చిన్న కుమారుడు విశ్వ సాయి వివాహ వేడుకకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరయ్యారు. కరీంనగర్లోని రెడ్డి ఫంక్షన్ హాల్ లో బుధవారం జరిగిన వివాహ మహోత్సవ కార్యక్రమానికి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై నూతన వధూవరులు విశ్వసాయి , శివాని లను ఆశీర్వదించారు.

## ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్150వ జయంతి వేడుకలు




కనిగిరి: ప్రజలకు చేరువ

సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 జయంతిని పురస్కరించుకొని స్థానిక అమరావతి కార్యాలయంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారికి పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి ఎమ్మెల్యే చేతుల మీదుగా అనారోగ్యంతో ఇంటికి పరిమితమైన వంశి కృష్ణ అనే దివ్యాంగుడికి అవసరమైన వీల్ చైర్ ను అందిచారు. ఈ కార్యక్రమంలో మానవతా చైర్మన్ వాగిచెర్ల వెంకటేశ్వర్లు, తదితర కమిటీ మెంబర్స్ అందరూ, మరియు టిడిపి నాయకులు జంషీర్ తదితరులు పాల్గొన్నారు. పలువురు పెద్దలు మహనీయుడు దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. పటేల్ గురించి ఎంత చెప్పినా తక్కువే, ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి మాట్లాడుతూ వారి ఆశయాలు యువతకు, ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని తెలియజేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ నివాళులర్పిస్తూ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించగలిగాము. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న మానవతా సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదములు

## వీరేపల్లి వరద బాధితులను పరామర్శించిన బుర్రా..

కందుకూరు : ప్రజలకి చేరువ

మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ బుర్రా మధుసూదన్ యాదవ్ కందుకూరు నియోజకవర్గం ఉలవపాడు మండలం వీరేపల్లి పడమర యానాది కాలనీ లో మొంథా తుఫాన్ కారణంగా రోడ్డు కొట్టుకుని పోయి రాకపోకలకు ఇబ్బంది ఉన్న రోడ్డు ను పరిశీలించి పంచాయతీరాజ్ ఏఈ తో ఫోన్ లో మాట్లాడి రోడ్డును త్వరగా వేయించాలని కోరారు మీరు త్వరగా రోడ్డు వేయించక పోతే నా సొంత నిధులు తో నేనే రోడ్డు వేయిస్తానని చెప్పారు. తరువాత ఎస్టి కాలనీలో 30 కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగిరెడ్డి, వెలిచెర్ల ధనకోటి, జిల్లా నాయకులు చీమల రాజా తల్లపనేని గోపి వెలిచెర్ల చంద్రశేఖర్, అమ్మనబ్రోలు బ్రహ్మయ్య కొటు కోటయ్య తాడికొండ వెంకట్రావు, నియోజకవర్గ ఐటీ వింగ్ అధ్యక్షులు పాలవల్లి అమర్నాథ్ రెడ్డి మండల నాయుకులు సయ్యద్ దస్తగిరి సాహెబ్ మానం సుబ్బారావు, సోషల్ మీడియా అలూరి మధు,వీరేపల్లి నాయకులు వైస్ ప్రెసిడెంట్ పొట్టేళ్ల మాల్యాద్రి, వార్డ్ మెంబర్ చౌటురి జాన్, తాటితోటి శేషయ్య, మాజీ వార్డు సభ్యులు మల్లవరపు శ్రీనివాసులు,నన్నం నారాయణ, నల్లగంగు మాల్యాద్రి తెల్లపాటి వెంకటేశ్వర్లు దార్ల ధనుంజయ, మర్లపాటి సుమన్ దగుమాటి ముసలయ్య, మర్లపాటి ప్రసాద్ గోల్లపూడి మధు, కోటేశ్వరరావు, శ్రీను, మాల్యాద్రి, వెంకట్రావు వెంకటేశ్వర్లు గ్రామ వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## టి ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో మియావాకి వనం ఏర్పాటు

కందుకూరు ప్రజలకు చేరువ ప్రతినిధి



టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) కందుకూరు నందు మియా వాకి వనాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం చురుకుగా సాగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ స్కందపురి సేవా సమితి కన్వీనర్ పువ్వాడ మౌనిక తెలిపారు. కళాశాల విద్యాశాఖ, ఆంధ్ర ప్రదేశ్ వారి అనుమతితో, స్కందపురి సేవాసమితి మరియు టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తో కుదుర్చుకున్న ఎంవోయూ లో భాగంగా ఈ కార్యక్రమం చేపట్టినట్టు వారు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో 1.5 ఎకరాల విస్తీర్ణంలో ఒక అడవితరహాలో మొక్కలను దగ్గరగా, దట్టంగా నాటి పెంచేటువంటి మియావాకి ప్రక్రియ ద్వారా ఈ వనాన్ని అభివృద్ధి చేస్తున్నట్లు తెలియజేశారు. 50 రకాల మొక్కలను, ఒక్కొక్క రకానికి పది చొప్పున 500 స్థానీయ మొక్కలను, నాటి వాటిని పెంచడం ద్వారా సుమారు 1000 గృహాల నుంచి మరియు వారు వినియోగించే ఏసీలు తదితర పరికరాల ద్వారా విడుదలయ్యే కార్బన్ డయాక్సైడ్ ను ఈ దట్టమైన మియావాకి వనం తనలో కలుపుకొని, స్వచ్ఛమైన ఆక్సిజన్ ను అందిస్తుందని తెలియజేశారు. ఈరోజు 1.5 ఎకరాల స్థలాన్ని సర్వే చేసి , మార్క్ చేయటం జరిగింది. శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సహకారంతో మరియు సూచనలతో చేపడుతున్న ఈ కార్యక్రమం, నవంబర్ నెలాఖరికల్లా పూర్తవుతుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వృక్ష శాస్త్ర అధ్యాపకులు, డాక్టర్ ఎన్. తిరుపతి స్వామి,బాలు నాయక్, కళాశాల అధ్యాపకులు డాక్టర్ పి. రాజగోపాల్, జి బ్రహ్మయ్య, డాక్టర్ ఎన్వి శ్రీహరి, రత్న కరుణ కుమార్ పాల్గొన్నారు.

## తుఫాన్ బాధితులకు నిత్యవసరాలు, నగదు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి





కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని శంఖవరంలో తుఫాన్ బాధితులకు ఒక్కొక్క కుటుంబానికి 25 కేజీల బియ్యం, రూ .3 వేలు నగదును ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. తుఫాన్ విపత్తును చంద్రబాబు ముందుచూపుతో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా చూశారన్నారు. కనిగిరి నియోజకవర్గ వ్యాప్తంగా తుఫాన్ వల్ల ముప్పు పొంచి ఉన్న బాధిత కుటుంబాలను గుర్తించి పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు భోజనంతోపాటు సదుపాయాలు కల్పించామన్నారు. తుఫాన్ అనంతరం కూడా బాధితులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో నిత్యవసరాలు, నగదును ప్రభుత్వం పంపిణీ చేసి ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, తెలుగు యువత అధ్యక్షులు అచ్చాల రవి, టిడిపి సీనియర్ నాయకులు శ్రీనివాసులు, తాసిల్దార్, ఇతర అధికారులు టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## సబ్సిడీ సెనగ విత్తనాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

ప్రజలకి చేరువ





కనిగిరి మండలంలోని చాకిరాల గ్రామంలో 25% సబ్సిడీతో 195 మంది రైతులకు 260 క్వింటాళ్ల శనగ విత్తనాలను ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రైతుల పక్షపాతి అన్నారు. సీఎం చంద్రబాబు రైతు సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నారన్నారు. కనిగిరి నియోజకవర్గంలో రిలయన్స్ బయో కంప్రెస్డ్ గ్యాస్ ప్లాంట్ల ద్వారా రైతుల భూములను లీజుకు తీసుకోని వారికి ఎకరాకు రూ.31 వేలు కౌలు లభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. చాకిరాల గ్రామంలో కూడా రైతులు రిలయన్స్ కంపెనీకి ప్రభుత్వం ద్వారా భూములను లీజుకు ఇచ్చేటట్లయితే వారికి కూడా మంచి కౌలు లభించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వం సబ్సిడీతో అందించే సెనగ విత్తనాలను, ఎరువులు, పురుగుమందులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి సూచించారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడు వారిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ హెూం శాఖా మంత్రి వసంత నాగేశ్వరరావు

ప్రజలకి చేరువ నందిగామ

రాష్ట్ర వ్యవసాయా శాఖ మంత్రి వర్యులు శ్రీ కింజరపు అచ్చన్నాయుడు వారితో మర్యాదపూర్వకంగా భేటీ అయిన మాజీ హెూంశాఖ మంత్రి వర్యులు శ్రీ వసంత నాగేశ్వరావు . గురువారం నాడు విజయవాడ లోని మంత్రి గారి క్యాంపు కార్యాలయం లో వసంత నాగేశ్వరరావు వ్యవసాయ శాఖ మంత్రి కింజరపు అచ్చన్నాయుడు వారిని కలిసి గత మూడు రోజుల నుంచి రాష్ట్ర ప్రజలను రైతులను అతలా కుతలం చేస్తున్న మొంధా తుఫాన్ వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని తక్షణమే పంట నష్టపోయిన ర్కెతులను గుర్తించి ఎకరాకు కనీసం 10 వేలు తగ్గకుండా నష్టపరిహారం అందించాలని విజ్ఞప్తి చేశారు. పకృతి వైపరిత్యాల వలన ప్రతి ఏటా రైతులు పంట చేతికి వచ్చే తరుణం లో తీవ్రంగా నష్టపోతున్నారని అన్నదాతలను ఆదుకోవాలని కోరారు మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు సూచనలను పరిగణలోకి తీసుకుని తక్షణమే పంట నష్టపోయిన రైతులను గుర్తించేలా చర్యలు తీసుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు అదేశాల మేరకు రైతులను అన్ని విధాలుగా ఆదుకోనున్నట్లు మంత్రి తెలిపారు